

మహిళలపై వేధింపుల నివారణకు చర్యలు

ప్రజాశక్తి-కందుకూరు

హైకోర్టు ఆదేశాల మేరకు కందుకూరు న్యాయస్థానాల్లో కందుకూరు సీనియర్ సివిల్ జడ్జి ఎం శోభా ఆధ్వర్యంలో పని ప్రదేశాలలో మహిళా లైంగిక వేధింపుల నివారణ, నిషేధం అనే విషయంపై అవగాహన సదస్సు శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జి ఎం శోభ మాట్లాడుతూ మహిళలు పనిచేసే ప్రదేశంలో జరుగుతున్న ,మహిళలు ఎదుర్కొంటున్న లైంగిక వేధింపులు వివరించాడు. నివారణ చర్యలు, శిక్షల గురించి వివరించారు. మహిళలు పనిచేసే ప్రదేశాలలో మహిళలకు వేధింపులు ఎదురైతే స్త్రీల సమానత్వం, స్వేచ్ఛకు భంగం కలుగుతుందన్నారు. దీనిని ఎలా ఎదుర్కోవాలో జడ్జి వివరించారు. ఈ కార్యక్రంలో ప్యానల్ న్యావాది జే వసంతలక్ష్మి ,న్యాయవాదులు ఎం మనోహర్, పోకూరి కోటయ్య ,ప్యారా లీగల్ వాలంటీర్లు గడ్డం వెంకట్రావు, గంగుల హరిబాబు ,కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జడ్జి ఎం శోభా

యువతపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి..!

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

ప్రభుత్వాల ఉదాసీనత..ఆదాయ మార్గాల కోసం యువత భవిష్యత్తును ఫణంగా పెట్టారు... ప్రభుత్వం దృష్టిపెట్టకపోవడంతో ఇటీవల గంజాయి విచ్చలవిడిగా రవాణా అవుతోంది. కొన్ని చోట్ల హెరాయిన్...మద్యం, ఇతర మత్తు పధార్ధాలు తీసుకోవడం వల్ల యువత చెడుమార్గం పడుతోంది.

ప్రభుత్వం యువతపై ప్రత్యేక దృష్టి పెట్టింది..మారుతోన్న సమాజపరిణామ క్రమంలో యువత ఎక్కువ భాగం చెడు వ్యవసాలకు బానిసలై పోతున్నారు.. .ఉద్యోగాలు, ఉపాధి దొరక్క గంజాయి, మద్యం, ఇతర మత్తులకు అలవాటు పడి జీవితాలు పాడుచేసుకుంటున్నారు.. తల్లిదండ్రులకు నిద్రలేని రాత్రులు మిగుల్చుతున్నారు...కాలేజీలోన్నూ పరిస్థితుల్లో మార్పు కనిపిస్తోంది.. ఈ క్రమంలో యువతను మంచి మార్గంలో పెట్టడంతోపాటు, చెడు వ్యసనాలకు దూరం చేసేలా ప్రభుత్వం వ్యూహరచన చేసింది... అన్ని శాఖలను సమన్వయం చేసుకొని గంజాయి. మత్తుపదార్ధాలు, ఆకతాయిలు. రౌడీ మూకల ఆటకట్టించడానికి ప్రభుత్వం అధికారులకు దిశానిర్దేశం చేసింది. అందులో భాగంగా కలెక్టర్ ఆనంద్, ఎస్పి కృష్ణకాంత్ నేపథ్యంలో సమన్వయ కమిటీ భేటి అయింది. ఇప్పటికే కొన్ని చర్యలు చేపట్టారు. మరికొన్ని పటిష్టమైన చర్యలతో యువతను మంచి మార్గంలో పెట్టాలనే ఉద్దేశంతో కార్యచరణ సిద్ధం చేశారు...

ఇది అత్యంత కిరాతకమైన హత్యలకు దారి తీస్తున్నాయి..చిన్న పాటి వివాదాలకే హత్యలు చేస్తున్నారు. ఇందుకు ప్రధాన కారణంగా గంజాయి, ఇతర మత్తు పదార్థాలు పోలీసులు చెబుతున్నారు. ఇటీవల జరిగిన వరుస హత్యలు ఇందుకు ఉదాహరణగా చెప్పొచ్చు. ఇటీవల ఒంగోలు టిడిపి నాయకుని హత్య కేసులో నెల్లూరు యువకులు కీలకపాత్ర పోషించారు. సుపారీ తీసుకొని హత్యలు చేశారని పోలీసు విచారణలో తేలింది. నెల్లూరు నగరంలో ప్రజలు ప్రశాంతంగా తిరగాలంటేనే భయపడిపోతున్నారు. ఎస్పి కృష్ణకాంత్ ఆదేశాలతో నెల్లూరు నగరం డోన్ నిఘాలో ఉంది. నగర డిఎస్పి సింధుప్రియ టీమ్

- ◆నేరాల అదుపునకు వ్యూహరచన
- ◆శాఖల మధ్య నమన్వయం
- ◆10 గంటలకే దుకాణాలు బంద్
- ◆తప్పుచేస్తే.. జైలు తప్పదు

వివిధ శాఖల అధికారులతో సమీక్షిస్తున్న ఎస్పి కృష్ణకాంత్

ఇటీవల కాలంలో కొంత నిఘా పెంచడంతో కొద్దిగా నేరస్తుల కదలికలు తగ్గినట్లు కనిపిస్తున్నాయి. రాత్రి సమయాల్లో దొంగల బెడద కాస్త తగ్గుముఖం పట్టింది. రౌడీ షీటర్లు, ఆకతాయిలు, గంజాయి బ్యాచ్‌లు, బ్లేడ్ బ్యాచ్‌ల కదలికలు కనిపించడం లేదు. నగరంలోని ప్రధాన కూడళ్లలో రాత్రి 1 గంటల వరకు నిర్వహిస్తున్న హోటళ్లను పోలీసులు కట్టడి చేశారు. రాత్రి 10.30 గంటలలోపు హోటళ్లు మూత వేస్తున్నారు. పది గంటల తర్వాత అంగళ్లు మూతపడుతున్నాయి. ఆకతాయిలు రాత్రి 10 తరువాత రోడ్లపై కనిపించడం లేదు. పోలీసుల తనిఖీలు ఎక్కువ కావడంతో ఇళ్లకే పరమితమవుతున్నారు. ప్రజా ప్రతినిధుల సైతం పోలీసులకు సపోర్టు చేయడంతో మరింత దూకుడుగా వ్యవహరిస్తున్నారు. ఇంజినీరింగ్, డిగ్రీ, ఇంటర్ కాలేజీల్లోనూ యువత రౌడీ బ్యాచ్‌లు, మత్తు పదార్ధాలకు బానిసలు అవుతుండడంతో సెలవుల తరువాత ఎస్పి ఆధ్వర్యంలో గట్టి చర్యలు చేపట్టడానికి ప్రణాళిక సిద్ధం చేశారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం , పోలీసు ఉన్నతాధికారులు నెల్లూరు నేరాలపై ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. దీనిని సీరియస్‌గా తీసుకున్న ఎస్పి కృష్ణకాంత్ నేరాల అదుపు చేయడానికి ఏం చేయాలనే అంశంపై పటిష్టమైన చర్యలకు ఉపక్రమించినట్లు సమాచారం. కొన్ని సందర్భాల్లో ఆయనే నేరుగా సంఘటనా స్థలం చేరుకొని కేసులను ఛేదిస్తున్నారు. ఇటీవల వేదాయపాళెం వద్ద జరిగిన హత్య కేసును స్వయంగా ఎస్పి పర్యవేక్షించి, నేరస్తుడుని అరెస్ట్ చేయించారు. నేరాలు అదుపు చేయడంలో పోలీసులు ఒక అడుగు ముందుకేసినట్లు కనిపిస్తోంది....

అన్నిశాఖల సమన్వయం..!

నేరాలను అదుపు చేయడంలో అన్ని శాఖలను సమన్వయం చేయడానికి కలెక్టర్ ఒ. ఆనంద్, ఎస్పి కృష్ణకాంత్ ఆధ్వర్యంలో శనివారం ఎన్‌సిఒఆర్‌డి సమావేశం నిర్వహించారు. ప్రజలతో కలిసి అన్ని శాఖలు సమన్వయంతో పని చేసేలా 1972 అనే టోల్ ఫ్రీ నంబర్ ప్రారం భించారు. మత్తు పదార్థాలు, గంజాయి రవాణా, కలిగి ఉన్నా, అమ్మినా, సేవించినా ఫిర్యాదు చేయొచ్చు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతారు. అన్ని శాఖలు సమన్వయంతో మాదక ద్రవ్యాల నిర్మూలనకు ప్రత్యేక చర్యలు కొనసాగించాలని కలెక్టర్ ఆదేశించారు. సెలవులలో తల్లిదండ్రులు వారి పిల్లల నడివడిక, ప్రవర్తనపై పరిశీలిస్తూ ఉండాలని. సెలవుల అనంతరం కాలేజీల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడానికి ఎస్‌సి సూచించారు. గంజాయి సంబంధిత కేసులలో ముద్దాయిలు ప్రవర్తనలో మార్పు రాకుంటే వారిపై పి.డీ చట్టం కింద కేసులు నమోదుకు ఆదేశాలు.జారీ చేశారు. మత్తు పదార్ధాలకు బానిసలైన వ్యక్తులను గుర్తించి వారికి కౌన్సెలింగ్ నిర్వహించాలని, వేసవి సెలవుల అనంతరం, మాదక ద్రవ్యాలు, మత్తు పదార్థాల దుష్పరిణామాలను వివరిస్తూ, స్కూల్స్, కళాశాలలో ఈగల్ క్లబ్స్ ద్వారా అవగాహన కార్యక్రమాల నిర్వహించాలని సూచనలు చేశారు. మాదక ద్రవ్యాల రవాణాను అరికట్టేందుకు జిల్లాలోని ఆర్‌టిసి, రైల్వే రవాణా మొదలగు వ్యవస్థల సమన్వయంతో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయనున్నారు.

జెఇఇ మెయిన్స్‌లో 'ఆక్స్‌ఫర్డ్' విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-కందుకూరు

జెఇఇ మెయిన్స్ పేపర్ 2 ఫలితాలలో కందుకూరు బి.ఆర్.ఆక్స్ ఫర్డ్ ఐఐటి, మెడికల్ అకాడమీ విద్యార్థులు జిల్లా స్థాయి లో నే సరికొత్త చరిత్ర సష్టించారని ఆ విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కరరావు తెలిపారు.అత్యధిక సంఖ్యలో జాతీయస్థాయిలో 5000 లోపు ర్యాంకులు సాధించిన మా విద్యార్థులు.షేక్ జబీర్ సుల్తాన్ (634),బొమ్మిశెట్టి హర్షిత (1066),షబానా కౌసర్(1337),జస్విన్ (1421) ,స్టెల్లా (1800) ,మహమ్మద్ ఈసా (2422),నాగభవిత (3394),విష్ణు ప్రియ (3611) ,పూర్ణిమ (3672),లతీఫ్ అహ్మద్ (3666),వైష్ణవి (3870),అభిరామ్ (4442)జాతీయస్థాయిలో ఇంతటి ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థినీ, విద్యార్థులను, ర్యాంకులు సాధించడంలో నిరంతరం శ్రమించే అధ్యాపక బందాన్ని బిఆర్ ఆక్స్‌ఫర్డ్ విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కర రావు, కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్స్ జి.బాల భాస్కర రావు, నరేంద్ర బాబు,ప్రిన్సిపాల్స్ అబ్బూరి వెంకటేశ్వర్లు, షాహుల్ హమీద్,ఇరాన్ ప్రత్యేకంగా అభినందించారు.

నక్షత్ర విద్యార్థినికి ఉత్తమ ర్యాంకు

:జెఈఈ మెయిన్స్ పేపర్-2 బిఆర్క్ పరీక్షా ఫలితాలలో సాధారణ విద్యార్థులతో అసాధారణ ర్యాంక్ లు సాధించి జాతీయస్థాయి లో , రాష్ట్ర స్థాయి లో అత్యుత్తమ ర్యాంక్లు సాధించారని నక్షత్ర ఐఐటీ జేఈఈ అకాడమీ విద్యార్థు సాధించారని కాలేజి డైరెక్టర్ శ్రీనివాసరా తెలిపారు.నక్షత్ర ఐఐటి అకాడమీ విద్యార్థిని కె.శ్రీజ (250310107950) 99.71 పర్సంటైల్ తో ఆల్ ఇండియా 15వ ర్యాంక్ సాధించారుకళాశాల ఆవరణలో జరిగిన అభినందన కార్యక్రమంలో డైరెక్టర్లు పి. శ్రీనివాసులు మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో నక్షత్ర ఐఐటీ జేఈఈ అకాడమీ విద్యాసంస్థకు గుర్తింపు తీసుకురావడానికి సహకరించిన మా విద్యార్థులకు,పేరెంట్స్ వారి శ్రేయోభిలాషులకు మరియు ఈ ఫలితాలు సాధించుటకు కషిచేసిన మా అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బందికి అభినందనలు తెలియజేస్తూ, మాకు అన్నివేళలా సహకరిస్తున్న ఆత్మీయులైన మా కళాశాల యాజమాన్యము కు ప్రత్యేక అభినందనలు తెలిపారు. నక్షత్ర ఐఐటీ జేఈఈ అకాడమీ డైరెక్టర్లు పి. శ్రీనివాసులు అధ్యాపకులు పాల్గొన్నారు.

4, 5 తేదీల్లో అదాలత్ : కలెక్టర్

ప్రజాశక్తి -నెల్లూరు : పెండింగ్‌లో ఉన్న పింఛన్ కేసులు, జి పి ఎఫ్ కేసులను సమీక్షించి పరిష్కరించడానికి జూన్ 4, 5 తేదీలలో నెల్లూరు, వింజమూరు లలో పెన్షన్ జి పి ఎఫ్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఒ. ఆనంద్ ఒక ప్రకటన లో తెలిపారు. పెన్షనర్లు జి పి ఎఫ్ చందాదారులకు సేవలను సకాలంలో సమర్థవంతంగా అందించడం కోసం జిల్లాలోని డి డి ఒ లకు విజయవాడ ప్రిన్సి పల్ అకౌంటెంట్ జనరల్ కార్యాలయం వారు అవగాహన కల్పిస్తారని తెలిపారు.



కలెక్టర్ ఆనంద్

గుడ్లూరులో పిచ్చికుక్క స్వైరవిహారం..

ప్రజాశక్తి -గుడ్లూరు : గుడ్లూరు బస్టాండ్ సెంటర్లో కుక్క సైరవిహారం చేసింది. ఏకంగా ఏడుగురు వ్యక్తులని కరిచి తీవ్రంగా గాయపరిచిన సంఘటన శనివారం జరిగింది. దీంతో కొందరు కర్రలు తీసుకొని వెంట పడడంతో పరుగు తీసిన కుక్క మరో రెండు గేదెలను గాయపరిచింది. గాయపడిన బాధితులు గుడ్లూరు లోని ప్రభుత్వ వైద్య ఆరోగ్య కేంద్రానికి చేరుకొని ప్రథమ చికిత్స చేయించుకున్నారు అనంతరం కందుకూరు వైద్యశాలకు చేరుకొని రేబిస్ వ్యాక్సిన్ సూది మంది కూడా వేయించుకోవడం జరిగినట్లు బాధితుడు దామా మధు తెలిపారు. కుక్కల బెడద లేకుండా చూడాలని పంచాయతీ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు

సుచిత్ర భౌతికకాయానికి నివాళి అర్పిస్తున్న విజయ డెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి

'సోమన'కు సతీ వియోగం

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :మండలం వరిగొండ గ్రామంలోని శ్రీ జ్వాలాముఖి అమ్మవారి ఆలయ ట్రస్ట్ బోర్డు మాజీ చైర్మన్ సోమన శ్రీనివాసులురెడ్డికి సతీ వియోగం కలిగింది. ఆయన భార్య సోమన సుచిత్ర (50) శ నివారం మతి చెందారు. గత కొంతకాలం నుంచి అనా రోగ్యంతో బాధపడుతున్న సుచిత్రకు కుటుంబ సభ్యులు చెన్నైలోని ఓ ప్రముఖ వైద్యశాలలో చికిత్సలు ఇప్పిస్తూ వచ్చారు. అర్యోగం మరింతగా విషమించడం తో సుచిత్ర శనివారం మృతిచెందింది. సుచిత్ర భౌతిక ఖాయాన్ని వివిధ రాజకీయ పార్టీల ప్రముఖులు, సన్నిహితులు, విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, దువ్వూరు కళ్యాణ్ రెడ్డి, కోడూరు కమలాకర్ రెడ్డి, కార్పొ రేటర్ వేలూరు మహేష్, రామ మందిరం ఫౌండర్ ఫ్యా మిలీ మెంబర్ గండవరపు శ్యామలమ్మ, స్వర్ణా వెంక య్య, ఒబ్బారెడ్డి సురేష్ రెడ్డి, శరత్ రెడ్డి, హరిబాబు యా దవ్, రమేష్ రెడ్డి, తదితరులు సందర్శించి నివాళులు అ ర్పించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.

పేకాట రాయుళ్ల అరెస్టు

ప్రజాశక్తి-వరికుంటపాడు :మండలం లోని పెద్దిరెడ్డి పల్లి గ్రామం వ్యవసాయ భూమి సమీపంలో పేకాట ఆడుతున్న ఐదుగురిని వరికుంటపాడు ఎస్ఐ ఎం రఘునాథ్ అరెస్ట్ చేశారు.పేకాట ఆడుతున్నారని విశ్వసనీయ సమాచారం రావడంతో ఆయన తమ సిబ్బందితో కలిసి శనివారం సాయంత్రం దాడులు నిర్వహించారు. దాడిలో పేకాట ఆడుతున్న ఐదుగురిని అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి రూ.1,45,000 ల నగదు, నాలుగు సెల్ ఫోన్ లు స్వాధీనం చేసుకున్నారు.కానిస్టేబుల్ వెంకటసుబ్బయ్య ఉన్నారు.

యోగాపై అవగాహన

నెల్లూరు : నగరంలో యోగాంధ్ర కార్యక్రమాలు జరుగుతున్నాయి. యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం పిలుపు మేరకు జూన్ 21వ వరకు నిర్వహిస్తున్న యోగాంధ్ర కార్యక్రమాల్లో భాగంగా శనివారం ఉదయం నగరంలోని పలు పార్కుల్లో యోగాంధ్ర కార్యక్రమాలు నిర్వహించారు. నెల్లూరు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో యోగా గురువులు అభ్యాసకులకు యోగాపై అవగాహన కల్పించి యోగసనాలు వేయించారు. యోగా గురువులు రమేష్, రవీంద్ర, స్వప్న తదితరులు పాల్గొన్నారు

వేసవి శిక్షణ శిబిరం

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు గ్రంథాలయంలో సమ్మర్ క్యాంపులో విద్యార్థులు పుస్తక పఠనం చేయించారు. తదుపరి చదరంగం ,అంత్యాక్షరి ఆటలు ఆడించారు. గ్రంథాలయంలో పుస్తక పఠనం విజ్ఞానాన్ని పెంచుతుందని గ్రంధ పాలకురాలు నాగరజని విద్యార్థులకు వివరించారు.

ఆలయానికి రూ. 2.84 లక్షల ఆదాయం

ప్రజాశక్తి-కందుకూరు :అంకమ్మ తల్లి ఆలయానికి రూములు నిర్మాణం ద్వారా 2,84,000రూపాయలు ఆదాయం వచ్చింది. ఆలయానికి పడమర, దక్షిణం వైపు ఉన్న స్థలంలో రూములు నిర్మించేందుకు శనివారం వేలం నిర్వహించారు. మొత్తం 24 రూములు నిర్మాణానికి బహిరంగ వేలం నిర్వహించగా దీనిలో దాదాపు యాభై మంది వ్యాపారుల దక్కించుకోవడానికి పోటీ పడ్డారు. ఎవరికి వారు స్వచ్ఛందంగా, ఇష్టపూర్వకంగా రూముల స్థలాలను పాడుకున్నారు. హెచ్చు పాటదారునికి స్థలాలను అధికారులు కేటాయించారు. ఎండోమెంట్ డిసి శ్రీనివాసరావు తోపాటు స్థానిక ఇఒ పలువురు దేవాదాయ శాఖ అధికారులు పాల్గొన్నారు. అదే సమయానికి అక్కడకు చేరుకున్న ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు బహిరంగ వేలం జరుగుతున్న తీరును పరిశీలించారు. అమ్మవారి ఆలయానికి రూముల ద్వారా నెలకు ఇంత మొత్తంలో ఆదాయం వస్తుండటంతో ఆనందం వ్యక్తం చేశారు. ఎవరెన్ని అనుకున్నా అమ్మవారి ఆలయం అభివద్ధి ఆగదని తేల్చిచెప్పారు. ప్రస్తుతం రూముల ద్వారా నెలకు సమకూరే నగదు దేవాలయానికి ఎంతో ఉపయోగ పడుతుందని తెలిపారు.

అంకమ్మ తల్లి అమ్మవారు అందరికీ దేవత అని అన్నారు. అమ్మవారి ఆచార మంతులను వెనకేసేది లేదని వారే ముందుండాలని కోరారు. వారికే పెద్దపీట వేస్తామని చెప్పారు. అందరి సూచనలు మేరకు మాత్రమే అలయ స్థలంలో రూములు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. అమ్మవారి తిరునాళ్ళకు ఎటువంటి ఇబ్బందులు ఉండవని అన్నారు.

ఆలయ అభివృద్ధికి చర్యలు : ఇంటూరి

ప్రజాశక్తి-కందుకూరు

ఎవరిని అపోహలు సష్టించిన అమ్మవారి ఆలయ అభివద్ధి ఆగదని ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు.కందుకూరు గ్రామ దేవత శ్రీ అంకమ్మ తల్లి ఆలయానికి పడమటి వైపు దక్షిణం వైపు ఉన్న స్థలంలో రూముల నిర్మించేందుకు శనివారం వేలంపాట నిర్వహించగా ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు వేలంపాటను స్వయంగా తిలకించారు. ఎమ్మెల్యే ఇంటూరి విలేకర్లతో మాట్లాడుతూ కందుకూరు గ్రామదేవత శ్రీ అంకమ్మ తల్లి ఆలయానికి రూముల నిర్మాణం ద్వారా 2,84,000 రూపాయల ఆదాయం వస్తుందని మొత్తం 24 రూముల నిర్మాణానికి వేలం పాట జరగగా సుమారు 50 మంది వరకు వ్యాపారులు పోటీపడ్డారని ఎవరికివారు స్వచ్ఛందంగా ఇష్టపూర్వకంగా రూములు స్థలాలను పాడుకున్నారని హెచ్చు పాటదారులకు స్థలాలకు అధికారులు కేటాయించారని తెలిపారు.అమ్మవారి ఆలయానికి రూముల ద్వారా నెలకు ఇంత మొత్తంలో ఆదాయం రావడం చాలా ఆనందంగా ఉందని ఎవరిని అనుకున్నా అమ్మవారి ఆలయం అభివద్ధి ఆగదని, ప్రస్తుతం వేలంపాట ద్వారా నెలకు వచ్చే ఆదాయం దేవాలయ అభివద్ధికి ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు.అంకమ్మ తల్లి అమ్మవారు అందరికీ దేవత అని కందుకూరు ప్రజల ఇలవేల్పు ఇలవేల్పు అని తెలిపారు.. దామా మల్లేశ్వరరావు,పిడికిటి వెంకటేశ్వర్లు,గొంది నరసింగరావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు

వాటర్ ప్లాంట్ ప్రారంభం

వాటర్ ప్లాంట్ ప్రారంభిస్తున్న ఎంపి, ఎంఎల్ఎ ఎంఎల్ఎ

ప్రజాశక్తి - లింగసముద్రం

వెనుకబడిన ప్రాంతమైన కందుకూరు నియోజకవర్గ అభివద్ధికి కట్టుబడి ఉన్నామని ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. లింగసముద్రం మండల కేంద్రంలోని కేఆర్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో విపిఆర్ ట్రస్ట్ ద్వారా ఏర్పాటు చేసిన విపిఆర్ అమతధార వాటర్ ప్లాంట్‌ను శనివారం ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు ప్రారంభించారు. వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించిన అనంతరం మహిళలకు బిందెలతో నీటిని స్వయంగా వేమిరెడ్డి అందించారు.వాటర్ ప్లాంట్ భవన నిర్మాణ దాత, పాఠశాల పూర్వ విద్యార్థి జనసేన పార్టీ మండల అధ్యక్షులు అంగులూరి నరసింహారావును ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కందు కూరులో ఇప్పటివరకు ఒకటి వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేశామన్నారు. ఇప్పుడు మరో రెండు వాటర్ ప్లాంట్లను ప్రారంభించామన్నారు. కందుకూరు నియోజకవర్గానికి ప్రాధాన్యతనిస్తూ మరో 10 వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేసేందుకు ప్రయత్నిస్తు న్నామన్నారు. అవి వివిధ దశల్లో ఉన్నాయన్నారు. పాఠశాల ఆవరణంలో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్ వల్ల అటు విద్యార్థులతో పాటు గ్రామస్తులకు కూడా ఎంతో ఉపయుక్తంగా ఉంటుందన్నారు. లింగసముద్రం మండలంలో తనకు మంచి మెజార్టీ ఇచ్చి గెలిపించారని, ఈ ప్రాంత అభివద్ధికి తప్పకుండా కట్టుబడి ఉన్నామన్నారు. సిఎం చంద్రబాబునాయుడు రాష్ట్రాన్ని అభివద్ధి చేసేందుకు నిరంతరం కషి చేస్తున్నారని చెప్పారు. త్వరలోనే తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ పథకాలు అమలు అవుతాయన్నారు. ఆగస్టు నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నట్లు చెప్పారు. పాత, కొత్త నాయకులందరూ కలిసి సమన్వయంతో ముందుకు సాగాలన్నారు. ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ మంచి సేవా దక్పథం కలిగిన పెద్దలు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఎంపిగా ఉండటం కందుకూరు ప్రాంత ప్రజల అదృష్టమ న్నారు. మెట్ట ప్రాంతమైన కందుకూరుకు విపిఆర్ అమత ధార వాటర్ ప్లాంట్లను కేటాయించిన ఎంపి వేమిరెడ్డికి ముందుగా లింగసముద్రం ప్రజల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వాటర్ ప్లాంట్ ద్వారా దాదాపు 2000 మందికి ప్రయోజనం ఉంటుందని చెప్పారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానో పాధ్యాయులు ఉమ్మడిశెట్టి మాధవరావు ప్రస్తావించిన పలు సమస్యలను పరిష్కరిస్తామని ఇంటూరి నాగేశ్వర రావు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీవో కట్టా శ్రీనివాసులు, అధ్యక్షుడు మాజీ ఎంపీపీ గూడూరు కల్పన,మాజీ జెడ్పిటిసి ప్రభావతి, పార్టీ నాయకులు అడపా రంగయ్య, అర్ధాకుల బాబు,నీలం బ్రహ్మారెడ్డి, గొర్రెపాటి సాంబయ్య,పూరిమిట్ల గురునాథం, జనసేన మండల అధ్యక్షులు అంగుళూరి నరసింహారావు,జనసేన కందుకూరు నియోజకవర్గం ఐటి కోఆర్డినేటర్ బింకం నరేంద్ర ఉన్నారు.

మహిళలకు నీరు అందిస్తున్న వేమిరెడ్డి, ఇంటూరి

పోలీస్ కుటుంబాల సంక్షేమానికి కృషి

ప్రజాశక్తి -నెల్లూరు :మినీ కాన్ఫరెన్స్ హాలులో పోలీసు పిల్లలకు కార్పోరేట్ కళాశాలలలో ఉచిత, రాయితీ అడ్మిషన్స్ కోసం కళాశాలల యాజమాన్యాలతో ఎస్‌పి కృష్ణకాంత్ సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పోలీసుల సంక్షేమమే మొదటి ప్రాధాన్యత.. అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు.పదోతరగతిలో ఉత్తీర్ణులైన మొత్తం పోలీసు పిల్లల కోసం 11 కార్పోరేట్ కళాశాలలలో ఉచిత రాయితీ అడ్మిషన్స్ పై చర్చించారు.మంచి మార్కులు పొందిన పోలీసు పిల్లలు, తల్లిదండ్రులను అభినందించి, అందరికీ పారదర్శకంగా సీట్లు కేటాయించేలా ఆదేశాలు జారీ చేశారు. అనంతరం కళాశాలలలో వారి పరిస్థితులను కనుగొని, వెంటనే పరిష్కార దిశగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అడిషనల్ ఎస్‌పి సౌజన్య, ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

నిందితుల వివరాలు వెల్లడిస్తున్న పోలీసులు

హత్య కేసులో నిందితులు అరెస్టు

ప్రజాశక్తి -రాపూరు : తాను ప్రేమించిన అమ్మాయి తనని కాదని వేరే వ్యక్తిని పెళ్లి చేసుకోవడానికి సిద్ధం కావడంతో అది జీర్ణించుకోలేక తండ్రిని పథకం ప్రకారం కిరాయి హంతకులను పెట్టించి చంపించిన ఉదంతం ఇదీ. ఇటీవల జరిగిన కూలింగ్ షాపు యజమాని షఫీ హత్య కేసును పోలీసులు ఛేదించారు. ఆ వివరాలను శనివారం పోలీసులు మీడియాకు వెల్లడించారు. సంద్రపల్లి మస్తాన్ షఫీ కుమార్తెను ప్రేమించాడు. మస్తాన్ ప్రేమించిన అమ్మాయికి వేరే వ్యక్తితో పెళ్లి నిశ్చయిమైంది. ఈ నేపథ్యంలో అది సహించలేని మస్తాన్ సుఫారీ ఇచ్చి హత్య చేయించాడు. ఈ నేపథ్యలో కేసు దర్యాప్తు చేపట్టిన పోలీసులు నిందితుడిని అరెస్టు చేశారు.



దద్దాల నారాయణనను సన్మానిస్తున్న దృశ్యం

దద్దాల నారాయణకు సన్మానం

ప్రజాశక్తి-వరికుంటపాడు :మండలంలోని తోటల చెరువుపల్లిలో ఉన్న ఎల్లమ్మ దేవస్థానంలో జరుగుతున్న తిరునాళ్లకు కనిగిరి నియోజకవర్గ వైసిపి ఇన్‌ఛార్జి దద్దాల నారాయణ శనివారం వచ్చారు. ఆయనకు స్థానిక వైసిపి నాయకుడు ముల్లంగి శ్రీనివాసులు స్వాగతం పలికారు. ఆలయ కమిటీ సభ్యులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేయించి సత్కరించారు. పందిళ్ల మధు, మాల కొండయ్య, వెంకటేశ్వర్లు, మాల్యాద్రి, పాపయ్య ఉన్నారు.

మాట్లాడుతున్న కోవూరు ఎంఎల్ఎ ప్రశాంతిరెడ్డి

నాయకులు సేవా భావం కలిగుండాలి

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం

గ్రామస్థాయి నాయకులకు సేవా భావం కలిగి ఉండాలని ప్రజల సమస్యలు తెలుసుకొని పరిష్కరించే వాళ్లే నాయకులని కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పేర్కొన్నారు. స్థానిక మండలంలోని మునులపూడి పంచాయతీలో వి పి ఆర్ అమృత ధార ప్రారంభోత్సవానికి శనివారం విపిఆర్ దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాసన సభ్యురాలు మాట్లాడుతూ గ్రామస్థాయి నాయకులు ప్రజల సమస్యలు తెలుసుకొని పరిష్కరించే దిశగా చూడాలన్నారు. అమృత ధార ప్లాంటును వి పి ఆర్ ఫౌండేషన్ లో మంజూరు చేసే మండలంలో విలేకరిగా విధులు నిర్వహిస్తున్న మురళి తన సొంత నిధులతో భవనాన్ని నిర్మించారన్నారు. ప్రజలకు అవసరమైన సమస్యలను తెలుసుకొని వాటర్ ప్లాంట్ భవనాన్ని నిర్మించిన మురళి లాంటి వాళ్లు నాయకులకు ఆదర్శమన్నారు. గ్రామాల్లోని మహిళలు పలు సమస్యలు ఆమె దృష్టికి తీసుకురాగా సంబంధిత అధికారులతో మాట్లాడి వెంటనే పరిష్కరించాలన్నారు. అనంతరం ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ రాజకీయాల్లోకి రాకముందే వి పి ఆర్ ఫౌండేషన్ ద్వారా పలు గ్రామాల్లో వాటర్ ప్లాంట్లను నిర్మించామన్నారు.జిల్లాలో ఇప్పటివరకు 175 వాటర్ ప్లాంట్ ను నిర్మించామని వాటి రిపేరు ఖర్చులను కూడా మేమే చూస్తున్నామన్నారు. వికలాంగులకు అవసరమైన ట్రై సైకిళ్లను ఇస్తున్నామని కావలసినవారు మాకు తెలియజేస్తే వారికి తప్పకుండా అందిస్తామన్నారు. మునులపూడి గ్రామ ప్రజలను చూస్తుంటే ఎంతో సంతోషకరంగా ఉందన్నారు. కార్యక్రమంలో బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయతీ చైర్ పర్సన్ మోర్ల సుప్రజ, టౌన్ అధ్యక్షులు గుత్తా శ్రీనివాసులు, రూరల్ అధ్యక్షులు బెజవాడ జగదీష్, గ్రామ సర్పంచ్ పత్తి వెంకటరమణారెడ్డి, సూరా శ్రీనివాసులు రెడ్డి, తాసిల్దార్ అంబటి వెంకటేశ్వర్లు, ఎంపీడీవో శ్రీహరి, గ్రామ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆగి ఉన్న లారీలు

రహదారిపై ఇష్టానుసారంగా లారీలు..

ప్రజాశక్తి-బిట్రగుంట

బోగోలు మండలం, కడ నూతల గ్రామం జాతీయ రహదారి పక్కన ఉన్న దాబాల వద్ద ఇష్టానుసారంగా రోడ్డు పైన లారీలను ఆపుతున్నారు. జాతీయ రహదారి పక్కన ఆగి ఉన్న లారీలను ద్విచక్ర వాహనదారులు ఢీకొని చనిపోయిన ఘటనలు చాలా ఉన్నాయి. పోలీస్ మొబైల్ వారు చూసి చూడనట్టుగా వ్యవహరించడంతో లారీ వాహనదారులు ఇష్టానుసారంగా లారీలు ఆపుతున్నారని, ప్రజలు వాపోతున్నారు. కడనూతల చెరువు పక్కన జాతీయ రహదారిపై ఇటీవల తెల్లవారుజామున కుటుంబంతో కలిసి కారులో ప్రయాణిస్తూ సమయంలో ఆగి ఉన్న లారీని ఢీకొనడంతో కుటుంబం సభ్యులందరూ మరణించారు. ఘటన జరిగిన కొన్ని రోజుల వరకు ఆ ప్రదేశంలో లారీలు నిలపకుండా పోలీస్ మొబైల్ వారు చూశారు. మరల యథావిధిగా చెరువు పక్కన చెట్లు ఉండడంతో లారీ వారు ఇష్టానుసారంగా లారీలు ఆపుతున్నారని పోలీస్ మొబైల్ వారు శ్రద్ధ తీసుకొని లారీలను నిలపకుండా చూడాలని గ్రామస్తులు కోరుతున్నారు. గొరవరం టోల్ప్లాజా వద్ద ఆపి ఉన్న లారీలను ద్విచక్ర వాహనదారులు ఢీకొని చనిపోయిన ఘటనలు చాలా ఉన్నాయి. అయినా పోలీసులు మాత్రం నామమాత్రంగా చర్యలు తీసుకుంటున్నారని ప్రజలు వాపోతున్నారు. రాత్రి ఆరు గంటల నుండి తెల్లవారుజామున 5 గంటల వరకు రోడ్డు మీదే లారీలు ఇష్టానుసారంగా నిలిపివేయడంతో దగ్గరికి వచ్చేంతవరకు ఆగి ఉన్న వాహనాలు కనిపించడం లేదని దీంతో ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. టోల్గేట్ సిబ్బంది, పోలీస్ ఉన్నత అధికారులు చొరవ తీసుకొని దాబా హోటల్ ముందు టోల్గేట్ ముందు లారీలను వాహనాలను నిలపకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

వస్తువులను చిందరవందరగా వేసిన దృశ్యం

వరుస చోరీలతో బెంబేలు..

ప్రజాశక్తి-వింజమూరు

మండల కేంద్రమైన వింజమూరులో ఈ మధ్యకాలంలో వరుసగా ఇళ్లల్లో దొంగతనాలు జరుగుతూ ఉండడంతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. పట్టణంలోని దేవత హాల్ దగ్గర శుక్రవారం రాత్రి ప్రభుత్వ ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు ఇంటిలో చోరీ చేసిన దుండగులు 30 సవర్ల బంగారం, పదివేల రూపాయల డబ్బులను తీసుకెళ్లారని ఇంటి యజమాని తెలిపారు. వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశారు. అనంతరం కలిగిరి సిఐ వెంకటేశ్వరావు, ఎస్ఐ వీరా శంకర్ ప్రేమ్ సిబ్బంది సుభాన్ వారి ఇంటికి వెళ్లి అన్ని పరిశీలించి కేసు నమోదు చేసుకొని విచారిస్తున్నామని తెలియజేశారు. అదే విధంగా వింజమూరులోని గ్రామ నగర్లో శుక్రవారం రాత్రి మద్దూరు చంద్రశేఖర్ రెడ్డి ఇంట్లో దొంగలు చోరీ చేసి వెండి వస్తువులను తీసుకెళ్లారని ఫిర్యాదు చేశారు.ఈ మధ్యకాలంలో వింజమూరు మండల పరిధిలోని కొన్ని గ్రామాలలో వరుస దొంగతనాలు జరగడం ఎక్కువ అవ్వడంతో బంగారు నగదు తీసుకెళ్లడం జరుగుతూ ఉన్నవి అలాంటి ఇళ్లల్లో ఇంతవరకు ఇలాంటి రికవరీ కూడా జరగడం లేదని బాధితులు వాపోతున్నారు.సంబంధిత పోలీస్ అధికారులు వెంటనే స్పందించి మండల పరిధిలో జరుగుతూ ఉన్న వరుస దొంగతనాల పైన నిఘా ఉంచి బాధితులకు సరైన న్యాయం చేయాలని ప్రజలు కోరుతున్నారు.

డివైఎఫ్ఐ నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-నెల్లూరు

32 డివిజన్ ట్రంక్ రోడ్ ఆఫీస్లో డివైఎఫ్ఐ జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం నెల్లూరు రూరల్ కార్యదర్శి కొండ ప్రసాద్, రూరల్ కమిటీ సభ్యులు ఎస్కె ఖలీల్ మాట్లాడుతూ 32వ డివిజన్లో ఎస్సీ కాలనీ ఏ, బి బ్లాకులతో ఎస్టీటీ కాలనీ సి బ్లాక్ ఈ ప్రాంతాలలో రోజువారి కూలి పనులు ఇళ్లల్లో పనులు చేసుకునే వాళ్లు ఎక్కువమంది జీవిస్తున్నారు. అనేక సమస్యలు ఉన్నాయి. వీధిలైట్లు డ్రైనేజీ, రోడ్లు, ఇళ్ల స్థలాలు, రేషన్ కార్డు, పెన్షన్ సమస్యలు ఉన్నాయన్నారు. యువజన సంఘం కార్యకర్తలు ప్రజల్లో ఉండి పని చేయాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎం. సుధాకర్, సిహెచ్ రమణయ్య, ఎస్కె షానవాజ్, ఎం.పెంచలయ్య, తదితర యువకులు పాల్గొన్నారు. అనంతరం నూతన కమిటీ 13 మందితో ఎన్నికైంది. ఎస్ బాల్, ఎస్.కె ఇన్సర్ అధ్యక్ష కార్యదర్శులుగా ఎన్నికయ్యారు ఉపాధ్యక్షులుగా మహేష్, మల్లి, సహాయ కార్యదర్శిగా ఎస్ కె ఫయాజ్, పెంచలయ్య, ఎస్ కె ఖాదర్, తదితరులు ఎన్నికయ్యారు.

సమాజాన్ని మార్చేలా విద్యనభ్యసించాలి

నిత్యాన్నదాత కంచి పరమేశ్వరరెడ్డి


బహుమతులు అందజేస్తున్న పరమేశ్వరరెడ్డి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

నేటి బాలలే రేపటి పౌరులు, అలాంటి చిన్నారులు తమ విద్యను సమాజాన్ని మార్చేలా విద్యను అభ్యసించాలని, యువతరంతోనే సమాజంలో మార్పు వస్తుందని సాంబశివ ఛారిటబుల్ ట్రస్టు అధినేత, నిత్యాన్నదాత కంచి పరమేశ్వరరెడ్డి పేర్కొన్నారు. 10వ తరగతిలో అత్యుత్తమ మార్కులు సాధించిన ఆత్మకూరు, అనంతసాగరం మండలాలకు చెందిన విద్యార్థులకు ప్రోత్సాహక నగదు బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమాన్ని పట్టణంలోని అలఘునా ధస్వామి ఆలయ కళ్యాణ మండపంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా నిత్యాన్నదాత కంచి పరమేశ్వరరెడ్డి విద్యార్థులనుద్దేసించి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కష్టపడి చదవాలని, వారి ద్వారా సమాజంలో మార్పు సాధ్యమవుతుందని పేర్కొన్నారు. విద్యార్థులు సమాజం కోసం చదవాలని, తల్లిదండ్రుల కోసం చదవాలని, చదువే జీవితంలో ఉన్నతస్థా యికి చేరుకునేందుకు దారి అని పేర్కొన్నారు. విద్యార్థులను ప్రోత్సహించ ేందుకు ఇలాంటి కార్యక్రమాలు తమ ట్రస్టు ద్వారా నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. అనంతరం 10వ తరగతిలో అత్యుత్తమ మార్కులు సాధించిన ఆత్మకూరు, అనంతసాగరం మండలాల ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసించిన విద్యార్థులకు నగదు ప్రోత్సహకాలను అందచేశారు. కార్యక్రమంలో పాల్గొన్న పలువురు వక్తలు కంచి పరమేశ్వర్ రెడ్డి చేస్తున్న సేవలు ఎంతో స్ఫూర్తిదాయకమని ప్రతి ఒక్కరూ అతను ఆదర్శంగా తీసుకొని సమాజానికి ఎంతోకొంత సేవలు చేయాలని వారు కోరారు. గణేష్ కోలాటం భజన వారి ఆధ్వర్యంలో కోలాటం ప్రదర్శన నిర్వహించారు .ఏఎంసీ మాజీ చైర్మన్ కుడుముల సుధాకర్ రెడ్డి, తెలుగుభారతి సేవా సమితి అధ్యక్షుడు సోమవరపు సుబ్బరాయుడు, విశ్రాంత ఉపాధ్యాయులు కెవి శేషారెడ్డి, వెలిశెట్టి నారాయణరావు, గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ కామేశ్వరి, జిల్లా ప్రధానోపాధ్యాయుల సంఘ అధ్యక్షులు సోమవరపు భాస్కర్ రెడ్డి, ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు అల్లంపాటి సురేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. .

కరోనా..టెన్షన్..

వీక్షణం..

కరోనా మహమ్మారి జిల్లా వాసులను మరో మారు భయాందోళనలకు గురిచేస్తుంది. జిల్లాను ఆనుకొని ఉన్న కడప జిల్లాలో కరోనా పాజిటివ్ కేసులు నమోదు కావడంతో జిల్లా ఒక్కసారిగా ఉలిక్కిపడింది. కరోనా నివారణకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం సూచనలు జారీ చేసింది. గతంలో మాదిరిగానే ప్రార్థన సమావేశాలు, సామాజిక సమావేశాలు, పార్టీలు, ఇతర కార్యక్రమాలు వాయిదా వేసుకోవాలని, రైల్వేస్టేషన్లు, బస్టాండ్లు, విమానాశ్రయాల్లో కోవిడ్ నిబంధనలు పాటించాలని, ఎక్కువ జనాభా ఉన్న ప్రదేశాల్లో మాస్కులు తప్పనిసరిగా వాడాలంటూ ఆంక్షలు విడుదల చేసింది. జ్వరం లేదా చలి, దగ్గు, అలసట, గొంతునొప్పి, రుచి లేదా వాసన కోల్పోవడం, తలనొప్పి, కండరాలు లేదా శరీర నొప్పులు, ముక్కు కారడం లేదా ముక్కుదిబ్బడ, వికారం, వాంతులు, విరోచనాలు ఉంటే దగ్గరలోని ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని సూచనలు చేసింది. అంతే కాకుండా ఆరోగ్యశాఖకు చెందిన 24 గంటలు పని చేసే ల్యాబ్ల్లో మాస్కులు, పీపీఈ కిట్ త్రిబుల్ లేయర్ మాస్కులను తగిన పరిణామంలో ఉంచుకోవాలంటూ హెచ్చరికలు చేసింది. నగరంలోని వి.ఆర్ పాఠశాలను తిరిగి ప్రారంభించేందుకు అనువుగా మౌలిక వసతులు కల్పించడంతోపాటు ఈ పాఠశాలకు పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటుంది. ఎప్పుడు విద్యార్థులతో కళకళలాడుతుండే ఈ పాఠశాల మూతపడటంతో బోసుపోవడం జిల్లా వాసులను భాదించింది. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పాఠశాలకు నూతన హంగులు సృష్టించడంతోపాటు ఈ విద్యా సంవత్సరం నుంచి వి.ఆర్ పాఠశాలను తిరిగి ప్రారంభిస్తామని మంత్రి నారాయణ, ఎంపి వేమిరెడ్డి ప్రభాకరెడ్డి ప్రకటించడం పట్ల జిల్లా ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలో చోటు చేసుకుంటున్న నేరాలను నియంత్రించి ప్రశాంత వాతావరణాన్ని కల్పించేందుకు పోలీసులు కార్డన్ సర్చ్ కార్యక్రమం చేస్తున్నారు. చేసిన ప్రతి సారీ సరైన కాగితాలు లేని వాహనాలు సీజ్ చేయడం, నేరాలకు పాల్పడి పోలీసుల నుంచి తప్పించుకోని తిరుగుతున్న అనేక మందిని అదుపులోకి తీసుకోవడం చేయడమే కాకుండా సాయంత్ర సమయాల్లో వాహనాలను చెక్ చేయడంతో నగరంలో నేరాలను నియంత్రించడంలో పోలీసులు సఫలమైనట్లు అనిపిస్తుంది. ప్రశాంత వాతావరణం తుపాన్ వచ్చే ముందు ప్రశాంతంగా ఏ విధంగా ఉంటుందో అదే విధంగా కనిపిస్తుందా అని ప్రజలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల కురిసిన చిన్నపాటి జల్లులకే నగరంలోని అండర్ బ్రిడ్జిలు డ్రెయినేజీ నీటితో నిండిపోవడం పల్ల ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. డ్రెయినేజీ కాలువల్లో పూడిక తీత పనులు ప్రతినిత్యం చేయాలని కార్పొరేషన్ అధికారులు సిబ్బందికి సూచన చేస్తున్నా ఆశించిన మేరకు ఫలితాలు రావడం లేదని, అధికారుల ప్రకటనలు కేవలం కాగితాలకు మాత్రమే సరిపోతున్నాయని, ఆచరణలో మాత్రం అంతంత మాత్రంగా ఉంటు న్నాయని ప్రజలు అనుకుంటున్నారు. జూన్ నుంచి రేషన్కోసం ప్రజలు రేషన్ దుకాణాలకు వెళ్ళాల్సిందే అని, గత ప్రభుత్వం అమలు చేసిన ఇంటింటికి రేషన్ బియ్యం సరఫరా చేయడం వల్ల అనేక అవినీతి అక్రమాలు చోటు చేసుకుంటున్నాయని, ఆ చర్యలను నిలివేస్తూ ఆదేశాలు జారీ చేసింది. దీంతో కొంత మంది లబ్ధిదారులు ప్రభుత్వ తీసుకున్న చర్యల పట్ల అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

నివాళి అర్పిస్తున్న దృశ్యం

సుజనమ్మకు నివాళి

ప్రజాశక్తి-కావలి.

కావలి రెడ్ క్రాస్ భవన నిర్మాణ దాత, ప్రముఖ వైద్యులు డాక్టర్ లక్ష్మి నరసారెడ్డి సతీమణి చిల్లకూరు సుజనమ్మ (85) శుక్రవారం ఉదయం చెన్నయ్లో మృతిచెందారు. ఈ వార్త డాక్టర్ లక్ష్మి నరసారెడ్డి అభిమానులు, రోటరీ, రెడ్ క్రాస్, ఐఎంఎ సభ్యులను విషాదంలో ముంచెత్తింది. శనివారం ఆమె సంతాపసభను రెడ్ క్రాస్ భవనంలో నిర్వహించారు. కార్యక్రమంలో కావలి రెడ్ క్రాస్ చైర్మన్.డి.రవిప్రకాష్ మాట్లాడుతూ, గత గురువారం డాక్టర్ లక్ష్మి నరసారెడ్డి ఇంటికి వెళ్లగా, సుజనమ్మ చక్కని అతిధ్యమిచ్చారన్నారు. ఆమె జమిందారి కుటుంబంలో జన్మించినా, నిరాడంబరంగా ఉండేవారన్నారు. రెడ్ క్రాస్, రోటరీ క్లబ్ కార్యక్రమాల నిర్వహణకు విరివిగా విరాళాలు ఇచ్చేవారన్నారు. కోవిడ్ విపత్తు సమయంలో, వాక్సిన్ వేసుకోడానికి ముందుకు వచ్చి డాక్టర్ లక్ష్మి నరసారెడ్డి సుజనమ్మ దంపతులు దేశంలోనే వాక్సిన్ వేసుకున్న వృద్ధ దంపతులుగా గుర్తింపు పొందారని, వారిని కలెక్టర్, ఎస్పిలు ఇంటికి వచ్చి అభినందనలు తెలిపారని గుర్తు చేశారు. ఆమె చెన్నై వెళ్లి కుటుంబ సభ్యుల మధ్య సునాయాస మరణం పొందారన్నారు. రోటరీ క్లబ్ సభ్యులు నల్లూరు రవికుమార్ మాట్లాడుతూ, రోటరీ క్లబ్ ద్వారా ఉచిత నేత్ర వైద్య శిబిరాలకు సహకరించేవారని, పేదల పట్ల ఔదార్యంతో వ్యవ హరించే వారని అన్నారు. వైద్యులు డాక్టర్ పాములూరు శ్రీధర్, డాక్టర్ రమ్య, యూత్ రెడ్ క్రాస్ కన్వీనర్ ఏ వి హనుమకుమార్ తదితరులు సుజనమ్మ సేవలను వివరించి నివాళులు అర్పించారు.

ఊటుకూరు పల్లిపాలెంలో వాటర్ ప్లాంటు

ప్రజాశక్తి-విడవలూరు

సముద్ర తీర ప్రాంతమైన ఊటుకూరు పల్లిపాలెంలలో శనివారం వి పి ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అమృతధార్ వాటర్ ప్లాంట్ ను కోవూరు నియోజకవర్గ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అన్నారు. విడవలూరు మండల కేంద్రంలో విపిఆర్ అమృతధార వాటర్ ప్లాంట్ను శనివారం ప్రారంభించి మహిళలకు బిందెలతో నీటిని అందించారు.ఎంపి వేమిరెడ్డి ప్రత్యేకంగా మత్స్యకారులను అభినందించారు. ఈ సందర్భంగా ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఊటుకూరు పల్లెపాలెం లో ఇప్పటివరకు వాటర్ ప్లాంట్ లేదని దాన్ని ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు విద్యార్థులతో పాటు గ్రామస్తులకు కూడా ఎంతో ఉపయుక్తంగా ఉంటుందన్నారు. దాదాపు 2,000 మందికి మేలు జరుగుతుందని వివరించారు. తమకు మంచి మెజార్టీ ఇచ్చి గెలిపించిందని, ఈ ప్రాంత అభివృద్ధికి తప్పకుండా కట్టుబడి ఉన్నామన్నారు. సిఎం చంద్రబాబునాయుడు రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేందుకు నిరంతరం కృషి చేస్తున్నారని చెప్పారు. త్వరలోనే తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ పథకాలు అమలు చేయనున్నారని వివరించారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా వాటిని తట్టుకొని సిఎం చంద్రబాబు పాలన సాగిస్తున్నారన్నారు. ఆగస్టు నుంచి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, మత్స్యకార నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

వేసవి శిక్షణ తరగతులు

ప్రజాశక్తి-ఉలవపాడు

స్థానిక శాఖా గ్రంథాలయం ఉలవపాడులో శనివారం వేసవి శిక్షణా తరగతుల్లో భాగంగా విద్యార్థులతో ముందుగా నీతి కథలు, జాతీయ నాయకుల జీవిత చరిత్రలు, విజ్ఞాన దాయకమైన పుస్తకాలు చదివించడం జరిగిందని గ్రంథపాలకుడు డి. కోటేశ్వరరావు తెలిపారు. అనంతరం పిల్లల్లో దాగున్న సృజనాత్మక శక్తి వెలికితీసే క్రమంలో వారికి క్యారమ్స్, చెస్ పోటీలు నిర్వహించారు. ఈరోజు మొత్తం 24 మంది పిల్లలు హాజరుకాగా యాక్టివిటీ ఫ్యాకల్టీ గా ఊటుకూరి. భాస్కర్ రాజా పాల్గొన్నారు.


సర్వే నిర్వహిస్తున్న తహశీల్దార్

రీ సర్వేను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి-కోవూరు

కోవూరు మండలం, వేగూరు గ్రామంలో జరుగుతున్న భూముల రీసర్వే కార్యక్రమాన్ని రైతులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ నిర్మలానందబాబా అన్నారు. కోవూరు మండలం, వేగూరు గ్రామంలో జరుగుతున్న సర్వే కార్యక్రమాన్ని శనివారం ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వే జరిగే ప్రాంతం గురించి రెండు రోజుల ముందుగానే ఆయా ప్రాంతాల్లోని రైతులకు తెలియజేస్తిమన్నారు. దీంతో ఆ గ్రామ రైతులు సర్వేకు హాజరై భూములకు సంబంధించి ఏ విధమైన సమస్యలున్నా ఇందులో సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ పరిశీలనలో ఆయన వెంట మండల సర్వేయర్ రమేష్ గౌడ్, గ్రామ రెవెన్యూ అధికారి మల్లికార్జున, గ్రామ సర్వేయర్లు, రైతులు ఉన్నారు.

మాట్లాడుతున్న చైర్పర్సన్ మోర్ల సుప్రజ

. 25 అజెండాలకు ఏకగ్రీవ ఆమోదం

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం

బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయతీ కార్యాలయంలో కమిషనర్ బాలకృష్ణ ఆధ్వర్యంలో శనివారం కౌన్సిల్ సాధారణ సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా నగర పంచాయతీ చైర్ పర్సన్ మోర్ల సుప్రజ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2 కోట్ల రూపాయలతో 20 వార్డులకు గాను ఒక్కొక్క వార్డుకు 10 లక్షల రూపాయల చొప్పున అభివృద్ధి పనులకు గాను మంజూరు చేస్తామన్నారు.2 కోట్ల రూపాయలు నిధులలో 1 కోటి రూపాయలు నుడా నిధులు, మరొక కోటి రూపాయలు ఎల్ఆర్ఎస్ నిధులు మంజూరయ్యాని తెలిపారు. కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి సహకారంతో బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయతీని అభివృద్ధి పరుస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్లు యరటపల్లి శివకుమార్ రెడ్డి, పఠాన్ నస్రీన్ ఖాన్ పలువురు కౌన్సిలర్లు, నగర పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

నేడు ఐదు గంటల పాటు విద్యుత్ సరఫరా నిలిపివేత

ప్రజాశక్తి-కోవూరు

కోవూరు మండలం, ఇనమడుగు గ్రామంలో ఉన్న ఇనమడుగు సబ్స్టేషన్ పరిధిలో ఆర్డీఎస్ఎస్ పనుల్లో భాగంగా కొత్త బ్రేకర్లు ఏర్పాటు చేస్తున్నందు వలన ఆదివారం సబ్స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఉదయం 9 నుంచి 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని ట్రాన్కో డీఈ మధుసూదన్రెడ్డి తెలిపారు. ఈ మేరకు శనివారం కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఇనమడుగు సబ్స్టేషన్ పరిధిలోని ఇనమడుగు, చెర్లోపాలెం, విఘ్నేశ్వరపురం గ్రామాల్లో పై వేళల్లో విద్యుత్ సరఫరా ఉండదని, అత్యవసర విభాగానికి వారు ముందస్తు ఏర్పాటు చేసుకోవాలన్నారు. పై ప్రాంతాల్లోని వ్యవసాయ వినియోగ దారులకు ఉదయం 4 గంటల నుంచి త్రీ ఫేస్ సరఫరా ఉంటుందన్నారు.

పాప కంటి ఆపరేషన్కు రూ.25వేలు అందజేత

ప్రజాశక్తి-కోవూరు: కోవూరు మండలం, గంగవరం గ్రామానికి చెందిన మాసన అనే చిన్నారి కంటి కేన్సర్తో బాధపడుతుంది. ఈ ఆపరేషన్కు లక్షలాది రూపాయలు ఖర్చు కావాల్సి వస్తుందని డాక్టర్లు తెలియజేయడంతో ఏం చేయాలో తెలియక తల్లిదండ్రులు ఆయోమయ స్థితిలో పడిపోయారు. ఈ మేరకు విషయం తెలుసుకున్న సాయి రక్ష చారిటబుల్ సభ్యులు పెద్ద మనస్సు చాటుకుని తమవంతుగా వారికి రూ.25 వేలను మాసన తల్లి వరలక్ష్మికి అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్టు సభ్యులు మాట్లాడుతూ ఈ చిన్నారి కంటి ఆపరేషన్కు లక్షలాది రూపాయలు వ్యయం అవుతుంది. ఎవరైనా దాతలు మానవత్వంతో ముందుకు వచ్చి ఆ పాప కంటి ఆపరేషన్కు తమవంతుగా సహకరించాలని ఈ సందర్భంగా వారు కోరారు. కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు లత, అనిల్, షేక్ నాయబ్, పరంధామయ్య, తదితరులు పాల్గొన్నారు.

స్పందించిన ఆరోగ్య శాఖ అధికారులు

ప్రజాశక్తి-ఎఎస్పేట: స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఫొటోతో ఉన్న పోస్టర్లు తొలగించ లేదని పలు మీడియా, పత్రికల్లో వచ్చిన వార్తలకు ఎట్టకేలకు సంబంధిత ఆరోగ్య శాఖ వారు స్పందించి, ఆ వాటిని కనపడకుండా వాటికి మార్ఫింగ్ చేయడం జరిగింది. ఆ ఫొటోలు స్థానంలో పూర్తిస్థాయిలో, ఎన్టీఆర్ ఆరోగ్య శ్రీ హెల్ప్ డెస్క్ లో దర్శనం ఇచ్చే విధంగా తగు ఏర్పాటు చేయాలని స్థానికులు టిడిపి నాయకులు కోరుతున్నారు.

మాట్లాడుతున్న ఇన్ఛార్జి ఎపిఎం

ఇన్ఛార్జి ఎపిఎంగా కృష్ణారావు బాధ్యతలు స్వీకరణ

ప్రజాశక్తి-ఉదయగిరి

వెలుగు ఎపిఎం మహమ్మద్ ఖాజా రహమంతుల్లా బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో కావలి ఎపిఎం పి.కృష్ణారావు ఇన్ఛార్జిగా శనివారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా బదిలీపై వెళ్తున్న ఏపీఎంకు సిబ్బంది వీడ్కోలు పలికారు. అనంతరం కొత్తగా బాధ్యతలు స్వీకరించిన కృష్ణారావుకు శుభాకాంక్షలు తెలిపారు. ముందుగా పొదుపు సంఘాల ద్వారా రావలసిన రుణాల రికవరీలు వేగవంతం చేయాలని ఏపీఎం మహమ్మద్ ఖాజా రహమంతుల్లా స్త్రీ శక్తి భవనంలో సీసీలు, వీవోఏ, వెలుగు సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. పొదుపు సంఘాలు బ్యాంకుల ద్వారా తీసుకున్న రుణాలు సక్రమంగా చెల్లించేలా సభ్యులకు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో వెలుగు సిసి లు, విఒఎ లు, సిబ్బంది పాల్గొన్నారు.

రేషన్ షాపులోనే బియ్యం తీసుకోవాలి

ప్రజాశక్తి-దగదర్తి

ఇక నుంచి తెల్ల రేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరూ ప్రతినెలా రేషన్ షాపులోనే రేషన్ బియ్యాన్ని తీసుకోవాలని తహశీల్దార్ పి.కృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో రేషన్ బియ్యం ఎండిఎం వాహనాల ద్వారా రేషన్ బియ్యాన్ని అందిస్తూ ఉండే వారన్నారు. ఇటీవల కాలంలో రేషన్ బియ్యం, పక్కదారి పడుతుండడంతో దీన్ని నియంత్రించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రేషన్ షాపులోనే బియ్యం అందించాలని ఆదేశాలు జారీ చేశారని తెలిపారు. దీనివల్ల రేషన్ బియ్యం అక్రమార్కుల చేతుల్లో పోకుండా ఉంటాయన్నారు. రేషన్ షాప్ డీలర్లు ప్రజలకు అందియాల్సిన రేషన్ బియ్యాన్ని అందియకుండా అక్రమార్కుల చేతుల్లోకి వెళితే రేషన్ షాపు డీలర్ క్రిమినల్ పై కేసు నమోదు చేయడంతో కాక షాప్ను సీజ్ చేస్తామన్నారు.

వీధి బాలలతో ఉన్న దృశ్యం

వీధి బాలల పరిరక్షణ

ప్రజాశక్తి-కావలి

హైకోర్టు వారి ఆదేశాల మేరకు సీనియర్ సివిల్ జడ్జి శ్రీమతి గీతావాణి సూచనల మేరకు కావలి టౌన్ ముసునూరులోని గిరిజన కాలనీలో వీధి బాలల పరిరక్షణ అనే అంశంపై న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాల్యవివాహాలు వాటి పరిణా మాలు, నిరక్షరాస్యత, వెట్టి చాకిరి నిర్మూలన చట్టం, బాల కార్మిక నిర్మూలన చట్టం, కార్మికులకు ఉన్న చట్టాలు, మొదలైన వాటిపై అవగాహన కల్పించారు. బడి ఈడు పిల్లలను బాగా చదివించి ఉన్నత శిఖరాలకు పంపించాలని లీగల్ ఎయిడ్ మెంబర్, న్యాయ వాది ఇసకల సాయి ప్రసాద్, లోక్ అదాలత్ మెంబర్ ఎం.మాల కొండారెడ్డి అక్కడకు హాజరైన బడి పిల్లలకు, వీధి బాలలకు, గిరిజనలకు తెలిపారు. వేసవిలో పిల్లలు నీటిగుంటల దగ్గరకు పోకూడదని, ఎక్కువ గా మంచి నీరు తాగాలని తెలిపారు.

లోక్ అదాలత్పై అవగాహన

ప్రజాశక్తి-కావలి.

లోక అదాలత్ పై అవగాహన పెంచుకొని కక్షలు కార్పణ్యాలు లేని సమాజాన్ని నిర్మించుకోవాలని లోక్ అదాలత్ సభ్యులు ఎం.మాలకొండా రెడ్డి తెలిపారు. కోర్టుకు రానివి, పెండింగ్ కేసులు ఖర్చు కాలయాపన లేని అప్పీల్ లేని అంతిమ తీర్పులను లోక్ అదాలత్ లో ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.కావలి న్యాయస్థానాల న్యాయమూర్తుల ఆధ్వర్యంలో కావలిలో జరుగు లోక్ అదాలత్ లో కక్షిదారులకు సత్వర న్యాయం అందుతుందని తెలిపారు. లోక్ అదాలత్ లో నిరుపేదలకు, ఎస్సి, ఎస్టిలకు ఉచిత న్యాయ సహాయం, న్యాయ సలహాలిస్తారని తెలిపారు. కొండాపురం, జలదంకి, కలిగిరి, కావలి, బోగోలు, మండలాల నుంచి కక్షిదారులు సత్వర న్యాయం కోసం ఈ లోక్ అదాలత్ సేవలను వినియోగించుకొని ప్రశాంతంగా జీవించాలని తెలిపారు.

8న అడవి పేరంటాలమ్మ ఉత్సవాలు

ప్రజాశక్తి - ఉదయగిరి

మండల పరిధిలోని గన్నేపల్లి గ్రామంలో వెలసి ఉన్న అడవి పేరంటాలమ్మ బ్రహ్మోత్సవాలు వచ్చే నెల 8వ తేదీ నుంచి ఐదు రోజులపాటు నిర్వహించబడతాయని ఆలయ కమిటీ చైర్మన్ పులుగుళ్ల రవీంద్ర శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు సర్వం సిద్ధమైనట్లు తెలిపారు. అమ్మవారి మొక్కులను తీర్చుకొనుటకు చుట్టుపక్కల మండల గ్రామాల ప్రజలే కాక ఇతర రాష్ట్రాల నుండి వలసలు వెళ్లిన ప్రతి ఒక్కరూ వస్తారని తెలిపారు.ప్రతి ఒక్కరూ ఆహ్వానితులే భక్తులు అందరూ అధిక సంఖ్య లో పాల్గొని బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. జరుగుతున్న ఉత్సవం లో నిత్యం అన్నదాన కార్యక్రమం ఉంటుందని తెలిపారు